JET2-1-TE

# నిరుత్సాహము, అణగారిన మరియు భవిష్యత్తును గురించి భయపడువారికి దేవుని ఆదరణ- కార్యక్రమం -1

అనౌన్సర్: ఈ రోజు జాన్ ఆంకర్ బర్గ్ షోలో,ఈత కొలనులో పడి తన వెన్నెముకను విరగ్గొట్టుకున్న 17 ఏళ్ళ ఉత్సాహవంతురాలైన, గుబ్బపు స్వారీ, హాకీ, ఈతను బాగా ఇష్టపడే స్త్రీ గురించి తెలుసుకుంటాం. అత్యవసరమైన ఆపరేషను తర్వాత తాను ఇక ఎన్నటికీ నడవలేను మరియు చేతులు కదపలేనని, తన మిగిలిన జీవితమంతా కేవలం చక్రాల కుర్చీకే పరిమితమై యుంటాననే విషయాన్ని తెలుసుకుంది. 45 ఏళ్ళ జానీ ఎరిక్సన్ టడా నిరుత్సాహములో, అణగారిన తనములో భవిష్యత్తును గురించిన భయములో ఎలా సహాయము చేశాడు?

40 సంవత్సరాల వయసులో మంచి ఆకారంతో వారానికి మూడుసార్లు రాకెట్ బాల్ ఆడుతూ తన స్వంత శిక్షణా కారుడిని కలిగియున్న వ్యక్తిని ఆలోచించుకోండి. అనుకోకుండా తన వెన్నెముకలో బాధ కలిగింది, చివరికది బాధాకరమైన ఆపరేషన్లకును తర్వాత అతని ప్రాణమును రక్షించడానికి డాక్టర్లు వెన్నెముకలోని ఎముకల నన్నింటినీ తీసివేయునట్లుగా చేసింది.

నేడు డా. మికాయేలు ఏస్లీ, మోడీ బైబిలు ఇన్స్టిట్యూట్ గౌరవ అధ్యక్షులు, మరియు జానీ ఎరిక్సన్ టడా లు నిరుత్సాహము, అణగారిన మరయు భవిష్యత్తును గురించి భయపడువారికి దేవుడిచ్చు ఆదరణ గురించి చెప్పనై యున్నారు. ఈ ప్రత్యేకమైన జాన్ ఆంకర్ బర్గ్ కార్యక్రమాన్ని తప్పక చూడండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: :మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. నేను జానీ ఎరిక్సన్ టడా మరియు డా. మికాయేల్ ఎస్లే తో మాట్లాడుతున్నాను. మనందరి మనసులో ఉండే భయంతో దీన్ని ప్రారంబిస్తున్నాను. ఐతే మీలో కొందరికి ఇతరులకంటే ఎక్కువగా మనసుల్లో ఈ భయం ఉండవచ్చు. అదే మరణ భయం, మనకూ వ్యాధులొస్తాయి, మరనాన్నెదుర్కొన్నాను. వీరందరు మరణాన్ని ఎదుర్కొన్నారు. దానిలోంచి బైటపడతామో లేదో మాకేసరిగ్గా తెలియదు. దేవుని హస్తాలకు అప్పగించుకున్నాము. వీరిద్దరూ ఆ అనుభవం గురించి మా ప్రేక్షకులకు చెప్పాలని కోరుతున్నాను. మికాయేలు, మొదట మీరు భయాన్ని గురించి, దేవుని సహాయాన్ని గురించి వివరించండి.

డా. మైకేల్ ఈస్లీ : నా ప్రియమిత్రుడొకరికి రెండుసార్లు పెద్ద 12 గంటలు జరిగే liver మార్పిడి ఆపరేషనులు చేశారు. ఆస్పత్రికి వచ్చి వార్డులో చేరడం, ఆపరేషనుకు సిద్ధం చేయడం ఆపరేషను గౌను తొడిగించడం వంటి వివరాలన్నీ చెప్పాడు. ఇవన్ని ముగిసిన తర్వాత భార్యను తీసుకొచ్చారు. సర్జరీ దియేటరులోకి తీసుకెళ్లడానికి ముందు భార్యతోటి కొంచం సేపు మాట్లాడొచ్చు. లోపలి వెళ్ళడానికి ముందు తన వేలి నుండి పెండ్లి ఉంగరాన్ని తీసి భార్యకిచ్చి బుగ్గపై ముద్దు పెట్టాడు. వరండాలోంచి వెళుతున్న స్ట్రెచ్చర్ పైన పడుకుని, పైన ఉన్న లైటులను లెక్క పెడుతూ, గౌనులు, ముఖానికి మూసుకులు ధరించిన ఇద్దర్ని చూస్తున్నాడు. అన్నివివరాల్ని చెప్పాడు. తన బిడ్డలకు భార్యకు ఇంకా పలువురికి వీడ్కోలు చెప్పాడు. "ఇప్పుడు, నేనూ, క్రీస్తు మాత్రం ఉన్నాం. బ్రతికితే ఆయన్ను సేవిస్తాను. లేకుంటే, ఆయన్ను చూస్తానన్నాడు. ఆ మాట నన్నెంతగానో కదిలించివేసింది. ప్రతి రోజు, అక్షరాలా, సర్జరీతో మత్తుమందు ఇస్తున్నప్పుడు కూడా, - ఇప్పుడు ప్రజల ఆరోగ్యాలు క్షీణించి పోతుండగా, ఇప్పుడు కూడా మనం ఆకారిడార్లో వెళ్తున్నానని తప్పక గుర్తు చేసుకోవాలి. "

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :"నేను కళ్ళు తెరిచి యేసు క్రీస్తును చూస్తానో లేదో తెలియదు. ఆ వైపున ఏమున్నదో తెలియదు గనుక నాకు మరణమంటే భయమని చెప్పేవారికి జవాబు చెప్పేదెలా? బైబిలు తెలిపే శుభవార్త ఏమిటి?"

**డా. మైకేల్ ఈస్లీ :** చూడండి, "కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడని" పునరుత్తానుడైన క్రీస్తు చెప్పిన మాటలు నిరీకాశానా నిచ్చాయి. నిజమే, క్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, సమాధి చేయబడి, మృతులలోంచి తిరిగి లేచాడని బైబిలులో అనేక వాఖ్యభాగాలు చెబుతున్నందున మనం యేసు క్రీస్తు ప్రభువని నమ్మి విశ్వసిస్తున్నాము. ఆయన్ను విశ్వసించిన వారికందరికి నిత్యజీవం లభిస్తుందని వాగ్ధానం చేయబడింది. మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నానని యోహాను చెప్పాడు. నా నిరీక్షిణ, జానీ, నిరీక్షణ, మీ నిరీక్షణ, యేసు క్రీస్తును అంగీకరించిన మనవంటి ప్రజలందరు- మనలాంటి వారు మరణం ఏసమయంలో వస్తుందోనని భయపడుతున్నప్పటికి - ఐతే నేనిప్పుడు దాన్ని గురించి భయపడటం లేదు.- మరణం తర్వాత జీవమున్నది. ఐతే ఇలాంటి స్థాయిని ఇంకా చేరుకోకుండా ఉన్న కొందరు ప్రజలు ఇది ఒక్కటి మాత్రం మనకు నిత్యజీవాన్నిస్తుందని నమ్మి రక్షణ పొందటానికి యేసు క్రీస్తు నంగీకరించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :ఔను, నాకు ఇతడు బాగా తెలుసు. ఇతణ్ణి నమ్ముతున్నానని కొందరు చెప్పడం విని ఉంటారు. నాకు అబ్రాహాము గుర్తుకు వస్తున్నాడు. అబ్రాహాము దేవుడిని నమ్మాడు. అబ్రాహాము ప్రజలందరిలో నీతిమంతుడని దేవుడు లెక్కించాడు. మనం కేవలం దేవుని నమ్మితే సరిపోతుందనుకున్నాను. దేవుడు క్రీస్తును పంపగా క్రీస్తు మన పాపాన్ని భరించాడు. సిలువత్యాగం మనకు సరిపోతుంది. క్రీస్తు మన

కొరకు చేసిన త్యాగానికి దగ్గరగా కూడా మనం వెళ్లలేము. ఆయన పరిపూర్ణంగా జీవించి మన పాపాలకు వెలా చెల్లించాడు. మన పాపాల్ని తొలగించి తన నీతిని మనలో ఉంచాడు. యేసు క్రీస్తూ స్వభావంతో దేవుని ఎదుట నిలబడగలిగితే అదే నాకు రక్షణ. యేసు క్రీస్తు మనకు దయచేసి పరలోకపు నీతి అనగా ఇదే. ఐతే దేవుడు ఈ ఈవినిస్తాడని మనం నమ్మాలి. మనం అనేకుల్ని నమ్ముతాం దేవుణ్ణి మాత్రం నమ్మం.

**డా. మైకేల్ ఈస్లీ :** చూడండి, మనుషులందరి మనసుల్లో పాపపు పనులు మంచి పనులనేవి కొన్ని ఉన్నాయి. పాపపు పని చేసి, దానికి బదులుగా ఒక మంచి పని చేస్తాం. పాపానికి బదులుగా ఒక మంచి పనిచేస్తే ఆ పాపం యొక్క ప్రభావం తగ్గి ఇక శిక్ష ఉండదనుకుంటాం. నేనింతకుముందే చెప్పినట్లుగా అందరం నరకానికి వెళ్లే రైల్లో ప్రయాణిస్తున్నాం. క్రీస్తునందు నమ్మకముంచి విశ్వసించకపోతే, లోకంలోని ప్రజలందరూ నరకానికి వెళ్లాల్సిందే. పాపాన్ని వదలాలి నా మంచితనంతో నాకు బదులుగా మరణించడానికి త్యాగంతో నేను క్షమించబడ్డాను. ఇది శుభవార్త.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :ఇది శుభవార్త.

**డా. మైకేల్ ఈస్లీ :** ఇది చాలా తేలికైన సత్యం. కొందరు ఈ విషయంలో బాగా తడబడుతుంటారు. ఎందుకంటే క్రీస్తును విశ్వసించడమే సరిపోతుంది కాని తామేస్వయంగా సత్క్రియలు చేయాలనుకుంటారు.

**జొని ఎర్కసన్ తడ:**చూడండి. ప్రజలకు దేవుడు కష్టాల్ని అనుమతిస్తున్నందుకు ఇది ఒక కారణం. ముఖ్యంగా అవిశ్వాసులకు. ఎందుకంటే మీరు కష్టాల గుండా వెళుతున్నప్పుడు. పెద్దగా అలారం మోగుతున్నట్లుంటుంది. యెర్ర జండాల్ని ఊపినట్లు, యెర్ర దీపాల వెలుగినట్లు, 'డూ - డూట్, డూ- డూట్' లేవండి, లేవండి మీ ఆత్మీయ మొద్దు నిద్రలోనుండి కష్టాలు, భాదలనగా అవిశ్వాసి ముఖంలో బలంగా

విదిలించి కొట్టిన మంచు నీళ్లలా తగులుతాయని "సమాధికి అవతలి వైపు ఏమి జరుగుతుందో తెలుసునా? రక్షణ విషయంలో ఏంచెయ్యబోతున్నావని" అడుగుతాయని తలుస్తున్నాను. మనల్ని ఆత్మీయ నిద్రలో నుండి లేపడానికి జీవితంలో క్షతాలు కలగకపోతే, ఇటువంటి సంగతులను గురించి మనం ఆలోచించమని నేను తలుస్తున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: :మనం చనిపోతామనే భయానికి సంబంధించి మీ స్నేహితురాలు డెనిస్ విషయంలో మీరొక చక్కని కథను చెప్పారు.

జోని ఎర్కసస్ తడ:డెనిస్ నాకు ఆసుపత్రిలో పరిచయమయింది. నేనున్నా ఆరుమంచాల వార్డులో ఆమె ఒక మంచంపై ఉండేది. నాకు ఎదురుగా మధ్య మంచంపై ఉండేది. ఆమె చాలా అరుదైన నరాల వ్యాధితో బాధ పడుతున్నది. పక్షవాతం, అంధత్వం. ఉత్సాహవంతురాలిగా ఒక ఉదయం నిద్రలేచిన యువతీ సాయంత్రానికి నడవలేకపోయింది. నేనామెను కలిసినప్పుడు, కదలలేని స్థితి, మంచానికి అతుక్కుపోయింది. ప్రభుత్వాసుపత్రిలోని వార్డులో నా తోటి పడుకుని ఉన్నది. ఆమె ఎప్పుడూ ధైర్యంగా ఉండేది. ఆమె తల్లి ఊరికి ఆవైపు నుండి దాదాపు ప్రతిరోజు చూడటానికి వచ్చి మంచం ప్రక్కన బైబిలు చదివి వినిపించింది. నేను ప్రక్క మంచంపై నుండి వింటుండేదానిని. ఐతే ఆమె ప్రదర్శిస్తున్న విశ్వాసపు స్థాయికి మాత్రం నేను ఎన్నడూ ఎదగలేక పోతుండే దానిని.

తర్వాత నేను, ఆ ప్రభుత్వ ఆస్పత్రినుండి వెలుపలికి వెళ్లి జీవించ సాగాను. మేరీలాండు విశ్వవిద్యాలయంలో చేరి చదివాను. నేను ప్రతి ఏడాది వైద్య పరీక్షలకు వెళ్లి ఆమెను కలిసేదాన్ని. ఐతే నా పక్షవాతం వ్యాధి తర్వాత ఎనిమిదవ సంవత్సరం నేను వెళ్లి డెనిస్ ను కలుద్దామని వార్డుకు వెళ్తే ఆమె అక్కడ లేదు. ఆమె ఎక్కడికి

వెళ్లిందని నేను నర్సును అడిగితే, ఆమె చాలా కాలం క్రితమే చనిపోయిందని వారు తెలిపారు. నాకు ఆశ్చర్యం కలిగింది ఎప్పుడూ వార్డులో ఉండేది. అప్పుడు నేను నా స్నేహితుని వద్దకు వెళ్లి ఈ సంగతిని చెప్పాను, మేము ఇద్దరం కలిసి కూర్చుని బైబిలు చేదువుతుండే వాళ్ళము. "నాకిది అర్థం కావడం లేదు. ఈ యువతికి సహాయంగా ఆమె తల్లి తప్ప మరెవరూ లేరు. ఆమె చెప్పే సాక్ష్యాన్ని అనేకులు వింటారనుకోడానికి అవకాశంలేదు. ఆమెను చూసేందుకు ఎవ్వరూ రారు. ఎనిమిదేళ్లు అంధత్వం. పక్షవాతంతో పది ఉన్నది. ఏమిటిది?" అన్నాను.

అప్పుడు నా స్నేహితుడు బైబిలులో నాకు ఒక వాక్య భాగాన్ని చూపించాడు. ఎఫెస్సీ 3:8-9. "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున,పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడ వలెనని ఉద్దేశించిన వాడై"- దీన్నే వేరేవిధంగా చెబితే, దేవుడు డెనిస్ జీవితమనే నల్ల బల్ల పైన తనను గురించిన సంగతులన్నిటిని స్పష్టంగా రాస్తున్నాడని నా స్నేహితుడన్నాడు. "నా కృప నీకు చాలును" అనే సంగతి. ఆమెను నిలబెట్టేందుకు శక్తినిస్తాను. 'సమస్త జ్ఞానమునకు మించిన సమాధానాన్ని ఇస్తాను', జానీ ఈ వ్యాధి, బాధలలో చూసి తెలుసుకోడానికి దేవా దూతలు దయ్యాలు ఎంతో ఆసక్తితోముని కాళ్ళమీద నిల్చుని మీ స్పందనను తెలుసుకోడానికి కాచుకుని ఉన్నాయన్నాడు. కనుక ఆమె బాధ వృధాగా పోయిందని తలంచకూడదు. ఎందుకంటే ఆ యినిమిది సంవత్సరాలలో, ఆమె గుడ్డితనం, పక్షవాతం వలన కలిగిన అసౌకార్యాలకు ఎన్నో రేట్లు మించిపోయిన ఆశీర్వాదాలు ఆమె పేరున జమచేయ బడుతున్నాయి. అది మీకు వర్తిస్తుంది. జానీ. ఆ దీవెనలు మీకు లభిస్తాయన్నాడు.

కనుక, మీరొక్కరు మాత్రమే బాధలు పడుతున్నారనుకోకండి. దేవా దూతలు, దయ్యాలు, అనేక లక్షల కోట్ల దూతలు, మనకనులకు కనపడని అనేక లక్షల అదృశ్య జీవులు, మీరు దేవుని యెడల చూపుతున్న విధేయతా, విశ్వాసాలను బట్టి దేవుని ఘనతను తెలుసుకుంటున్నాయి. ఎందుకంటే ప్రతి దినం, ఇక్కడ భూమిపైనా మనం చేసే ప్రతి పనిని బట్టి పరలోకంలో దానికి తగిన మోతాదులో మనకు సంతోషం, ఆరాధన దేవుని సేవలు లభిస్తాయి. నేను పరలోకంలో డెనిస్ ను ఆమె మన దీవెనల్ని క్రీస్తు పాదాల ముందు సమర్పించడాన్ని చూడాలని ఆశిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :దీన్ని కొంచం మార్చి చెబుతున్నాను. ఎందుకంటే కాళ్ళు చేతులు పడిపోయిన కొందరు ఇటీవలి కాలంలో నన్ను చూసి ఈ విధంగా ప్రశ్నించారు. నేనిలా బ్రతికి మాత్రం ప్రయోజన మేమిటి? ఇక పడకలోంచి లేవలేనని చెప్పారు. జాస్. నా పిల్లలకు ఎప్పుడూ సమస్యలే. వారికి ఏమీ సహాయపడలేకున్నాను. నా భార్య నాకు పరిచర్యలు చేస్తూ విపరీతంగా అలిసిపోతున్నది. నేనూ మా పని చెయ్యలేక పోతున్నాననే దిగులు. కనుక నేను బ్రతికి ప్రయోజనమేమిటంటారు. ఈ ప్రశ్నకు మీరు యేమని జవాబు చెబుతారు.

**జోని ఎర్క్ సస్ తడ:**మంచిది. మీరు అడిగిన ప్రశ్న ఆసక్తికరమైనది. నేను ఇటీవల ఒక స్నేహితురాలితో మాట్లాడాను. పక్షవాతం, పడకలో నుండి లేవలేదు. నిరంతరం నొప్పి, ఆమెతోటి మాట్లాడి నేను కీర్తనలు 10:17 ను చెప్పాను. "యెహోవా, ... బాధపడువారి కోరికను విని యున్నాడు. ఆయన వారి ప్రార్ధనను ఆలకించి ప్రోత్సాహాన్నందిస్తాడు". బాధితులు దేవునికి చేసిన ప్రార్ధనల్లో అధిక శక్తి ఉంటుందని ఆ వాక్యంనాకు వివరంగా తెలుపుతున్నది. దేవుని ముందు మనకొక ప్రాధేయ స్థానం ఉన్నది. దేవుని అతిపరిశుద్ధ మందిరంలోని సింహాసనం వద్దకు ఇతరులు పంపించబడ్డారు గాని మనకు మాత్రం అనుమతి ఉన్నది. బాధితులు ఇతరులను

గురించి దేవుని ఎదుట విజ్ఞాపన ప్రార్ధనలు చేసినప్పుడు, దేవుడు ముందుకు వంగి బాధితుల మానవుల్ని చెవి యొగ్గి వింటాడు. ఎంతో నెమ్మదిగా బలహీన స్వరంతో చేసిన ప్రార్ధన ఈ లోకంలోని దేశాల పునాదులను కదిలించి మనుషుల మనసులలోని పాపపు ఆలోచనల్ని తొలగించి, అతి బలమైన దుర్గములను కూల్చివేసి మిషనరీలకు విజయాన్ని ఇవ్వగలదని నేను ఈ స్నేహితునితో చెప్పాను.

మీ జీవితంలో ప్రార్ధనకున్న శక్తిని దయచేసి ఎన్నడు తక్కువగా అంచనా వేయకండి. దేవుడు భాదితుల ప్రార్ధనను వింటాడు. ఆయన వ్యాధి గ్రస్తుల్ని వారి పడకలపైన ఎత్తి పట్టుకుంటాడు. ఎందుకంటే వారు ఆయన ఎదుట చేసే ప్రార్ధనలు అంతబలం, అంత శక్తిని కలిగి ఉన్నాయి. ప్రార్ధనలో గప్ప బలమున్నది. నేను పరలోకం చేరుకున్న తర్వాత ఆ పని ఎందుకు చేయలేక పోయాననుకోకూడదు. నేను పరలోకం చేరినతర్వాత, అయ్య బాబోయ్? నా ప్రార్ధనల వలన నేను ఇంత సాధించగలిగానా? ఇంత? ఎక్కువగా ఎందుకు ప్రార్ధించలేదు. అని తలంచకూడదు. కష్టాల వలన మనం ప్రాధాన్యతను తెలుసుకో గలమనుకుంటాను. మోకాళ్ళపైన ప్రార్ధించవలసిందే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :మీలో కొందరు, మీరు ఈ లోకంలో జీవిస్తున్నారు గాని మీ శరీరం కొద్దికొద్దిగా తీరని వ్యాధుల వలన కృశించి పోతున్నది. దీన్ని మార్చడానికి మీరు ఏమీ చేయలేరు. అంతం దగ్గరైనదని గుర్తించారు. మీకిక విలువ ఏమున్నది? అప్పుడు మీరేం చేస్తారు? ఎందుకు ఇలా బ్రతకాలి జానీ. మనం దేవుని మహిమ పరుస్తూ ఆయనచే ఎలా వాడబడగలమో చెప్పండి. ఇదే స్థితిలో ఉన్న ఇతరులు వాడ బాధని విధంగా మీరు వాడబడుతున్నారా?

**జోని ఎర్కసన్ తడ:**నాకు పరిచయమున్న కార్ల, కార్ల లార్సన్ అనే ఆమెను గురించి ఆలోచిస్తున్నాను.

ఆమెకు చెక్కర వ్యాధి ముదిరిపోయింది. చేతివేళ్ళు రెండింటిని తొలిగించారు. రెండు కాళ్ళను తీసేశారు. ఒక కిడ్నీని మార్చారు. గుండెపోటు. నీరు చేరడం, రక్తనాళాల్లో వ్యాధి, కళ్ళు కనపడవు అయ్యో బాబోయ్. నేనీమెను కలవాలనుకున్నాను. ఆమెను కలిసి "కార్ల, మీరింత ధర్యంగా ఉంటారనుకోలేదని చెప్పాను. అందుకామె", నా శరీరంలో ఇంకొన్ని భాగాల్ని తీసివెయ్యకముందే ఇక్కడికి వస్తే మంచిదనుకున్నానని చెప్పింది. ఈమె సదస్సుకు వెళ్లిన తర్వాత అక్కడ సంతోషంగా గడిపిన కొద్దీ రోజుల తరువాత, నా కొక బహుమతిని పంపింది. అది ఆమె కట్టెకాళ్ళలో ఒకటి. దానిలో ఉత్తరాన్ని పంపింది. మీ తోటి నిమిత్తం శరీరం ఉండటం వీలవదు గనుక, చిన్న భాగాన్ని మాత్రం పంపుతున్నానని రాసింది. ఎంత గొప్ప స్త్రీ!

ఐతే మొదటి సభలో ఆమె పెద్ద సంతోషంగా లేదు. దిగాలుగా ఉంది. కృంగిపోయి యుంది. శరీరంలో తీరని వ్యాధులు. ఇంకా చెయ్యాల్సిన సర్జరీలు, మరణం కలగవచ్చు. ఆమె బాధలో ఉన్నది. నేను చేతుల్ని కదిలించలేను. నేనున్నాను, "చూడు, నీకు మిగిలి ఉన్న చేతి వేళ్ళతో నీ బైబిలును తీసుకుని ఫిలిప్పీయులకు పత్రిక తెరువు. పౌలు చెప్పిన మాటలని చదువు. అతడు వెళ్లి క్రీస్తుతో కలిసి ఉండాలా, లేక శరీరంతో ఈ లోకంలోనే ఉండాలా అనే మీమాంసలో ఉన్నాడు. రెంటి మధ్య నలిగిపోయాడు. కార్ల, దాని తర్వాత వచనం చూడు. మీకోసం శరీరంతో నిలిచి ఉండటం. అవసరమన్నాడు". కార్ల, ఎందుకు ఇంకా జీవించి ఉండాలని తెలుస్తున్నావు. ఐతే నీ నర్సుకు యేసు క్రీస్తును గురించి తెలియదు. ఆస్పత్రిలో నిన్ను, నీలోని హాస్య చతురతను ప్రేమిస్తున్న స్త్రీలకు కూడా యేసు క్రీస్తు ఎవరనే సంగతి తెలియదు. దేవుడు నీకు ఒక బాధ్యత నిచ్చాడు. నీ చుట్టూ పలువురు ప్రజలున్నారు. నీవు త్వరగా చనిపోకుండా మరి కొత్త కాల ముండటం వారికి అవసరం. కనుక, కార్ల, నాతోనూ, నీలో ఉన్న ఇతరులతోను మరికొంత కాలం ఓర్చుకో. మన ప్రభువైన యేసు

క్రీస్తు కొరకు నరకానికి వెళ్లే స్థితిలో ఉన్న ప్రజలను రక్షించడానికి నీవు మరి కొంత కాలం ఓర్చుకుని జీవించాలన్నాను.

ఆమె, ఈ విధంగా మునుపు ఎన్నడూ ఆలోచించలేదు. ఐతే అపొస్తలుడు పౌలు చెప్పిన మాటల ప్రకారం మేము వ్యాధితో, బాధలో నిండిన ఈ శరీరాలతో జీవించడం ఇతరులకు చాలా అవసరం. మేము ఇతరులకు మా కుటుంబానికి స్నేహితులకు, పొరుగు వారికి, వ్యాపార భాగస్వాములకు, కాలేజీ విద్యార్థులకు. మేము పనిచేస్తున్న ఆఫీసులో ఉద్యోగికి, కాలేజీ కేంటినులో ఉన్న స్త్రీలకు మేము ఎంతో అవసరము. మా అవసరమున్న వారు అనేకులున్నారు. డ్రై క్లినింగ్ లో ఉన్న స్త్రీలు మార్కెట్లో పనిచేసే యువకుడు. మేము ఇవ్వగల దానికోసం కాచుకుని ఉన్న అనేకులు మా చుట్టూ ఉన్నారు. కార్ల మరొక నాలుగు సంవత్సరాలు ఈ విధంగానే జీవించిన తర్వాత పరలోకం వెళ్ళింది. ఐతే. ఆమె ఎన్ని ఆత్మలను తనతో పరలోకం తీసుకెళ్ళిందో!.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :చాలా కాలం క్రితం మా అమ్మకు వచ్చిన వ్యాధి వలన ఆమె మాటలాడలేక పోగా మాట పడిపోయింది. ఆ తరువాత కాళ్ళు కూడా పడిపోయాయి. ఆమెకు అన్ని పనులు మరొకరు చేయవలసి వచ్చేది. ఆమెకు ఫోన్ చేసి మాట్లాడుతుండే వాడిని. ఆమె కంప్యూటర్ పై టైప్ చేసి పంపించే యాంత్రికమైన సందేశాన్ని వినడం నాకు అలవాటయింది. నా కొరకు చిన్న ప్రార్ధనను టైప్ చేస్తుండేది. ఆ ప్రార్ధన ఆ యంత్రంలోంచి సందేశంగా నాకు అందేది. మా అమ్మను గురించిన కొన్ని సంగతులు నాకు సరిగా జ్ఞాపకం లేవు గాని. ఆ ప్రార్ధనలు మాత్రం నాకు బాగా గుర్తున్నాయి. అలాంటి పరిస్థితిల్లో ఉన్న వారికి చెబుతున్నాను. అదే మంథా పెద్ద కష్టం కాదనుకున్న దేమో ఆమె పంపిన ప్రార్ధనల్ని నేను ఎన్నడూ మరచిపోను.

జానీ, ఇప్పుడు అంశాన్ని మారుస్తున్నాను. కుటుంబ సభ్యులలో కొందరు, వ్యాధిగ్రస్తులకు, దీర్ఘ రోగాలతో పడకపై పడియున్న వారికి సంవత్సరాల తరబడి ఎలాంటి విశ్రాంతి లేకుండా సేవచేస్తూ అలసిపోతున్నారు.

మీకు ఆ రోగాలపై ఎంతో ప్రేమ ఉన్నది. ఐతే మీరు ప్రతి రోజు విరామం లేకుండా పరిచర్య చెయ్యాలి. వీరిలో కొందరు విశ్రాంతి లేని పరిచర్యలతో అలసిపోయి, కృంగిపోయిన స్థితిలో పడతారు. నేనిక వదిలేస్తున్నాను. నా వాళ్ళ కాదంటారు. ఐతే, మీరు వదలడానికి వీలులేదు. ఇలాంటి వారికి మీ సలహా ఏమిటి?

జొని ఎర్కసన్ తడ:మంచిది, మొదటిగా, రోగులై ఇతరుల చేత పరిచర్యలు చేయించుకుంటున్న వారికొక మాట చెబుతున్నాను. సహాయకులకు వందనాలు చెప్పండి ఆవ్యక్తి తోటి ప్రేమగా మాట్లాడండి కఠినంగా ఉండకూడదు. గమనించండి మీకు భోజనం పెట్టడానికి, ప్రక్కకు తిప్పడానికి, మీదుప్పట్లు మార్చడానికి దేవుడు ఆ వ్యక్తిని మీ జీవితంలోకి పంపాడు. కనుక వారితో ప్రేమగా ఉండండి. గతంలో ఒకరిలా గున్నారు. జానీ. నిన్ను సౌకర్యంగా, హాయిగా ఉంచాడని నీ సహోదరి ఎంతగానో శ్రమ పడుతున్నది. ఆమెకు ఒక కృతజ్ఞత చెప్పావా? అతడు వేగంగా వెనక్కు తిరిగి బైటకు వెళ్ళిపోయాడు. అతడిపైన కోపంతో నా ముఖం ఎరుపెక్కి పోయింది. ఐతే నాకు మంచి సలహా నిచ్చాడు ఇప్పుడు నా సోదరినెంతో ప్రేమిస్తున్నాను. మర్చిపోకుండా 'కృతజ్ఞత' చెబుతుంటాను.

సహాయకులు ఇతరుల సహాయాన్ని కోరడం కూడా చాలా ముఖ్యం. మనకు ఆత్మాభిమానం చాలా అధికం ఊపిరి గట్టిగా పీల్చుకుని అందరి ఎదుట నిటారుగా నిల్చుంటాం. పొట్టను లోపలి లాగి గర్వంగా చూస్తుంటాం. ఈ పని చెయ్యగలమంటాం. ఐతే ఐ సేవ చేయలేము. మనమందరం ఒకరికొకరం పరిచర్య చేసి సేవించడానికే దేవుడు ఆత్మీయ సమాజాన్ని లోకంలో ఉంచాడు. సహాయం చెయ్యమని అడగటం మంచిది. ఎందుకంటే మా చర్చిలో ఉన్న మరొక సభ్యుని యెడల మీరు ఎవరితూనూ కలవకుండా ఉన్న అతని యెడల మీరు; అతడిని సహాయ పడమని అడగటం ద్వారా అతడికి సహాయ పడుతున్నారు. యేసు క్రీస్తు ప్రజలకు పరిచర్య చేయడానికే వచ్చాడు. అతడు, చర్చిలో ఉన్న ఆ వ్యక్తి, ఆరాధన కూడికలో ఉన్న ఇతరులు. ఇలాంటి

వాళ్ళందరూ మీ ఇంటికి రావాలి. మీ వంటగదిలోకి. మీ పడక గదిలోకి వచ్చి సహాయ పడాలి. వ్యక్తిగత పనులలో, ఇతర పనులలో దుకాణాలకు వెళ్లడంలో. ఇస్త్రీ చేయడంలో టవల్లను మడచడంలో నేలను తుడవటంలో మీకు సహాయం కావాలి. సహాయాన్నడగండి. మీరు ఇప్పుడున్న చర్చిలో మీకు సౌకర్యంగా లేకపోయినట్లైతే, మీరు సహాయాన్ని అడగగలిగే మరొక చర్చికి వెళ్ళండి, సంఘస్థులు వచ్చి మీకు సహాయపడగలిగే సాంఘాన్ని వెతకండి. ఎవ్వరూ ఒంటరిగా బాధపడకూడదు. రోగంతో  మంచాన బడినవారైనా లేక వారికి సహాయం చేస్తున్నవారైనా, ఎవ్వరూ ఏ దంపతులు, ఒంటరిగా కష్టపడకూడదు. అందుకే సంఘం ఇక్కడ ఉన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :నాకు ఆపరేషను చేసినప్పుడు, న భార్య నాకెంతో సహాయం చేసింది. సిండి మీకు చేసిన సహాయాన్ని గురించి చెప్పండి. మీకు ప్రజలు సహాయం చేశాడరు. మీరు ఎవర్నీ సహాయం అడగరు. అన్నీ పనుల్ని నేనే స్వయంగా చేస్తానంటారు. ఔనా? ఐతే మిమ్మల్ని మీరు సంరక్షించుకోలేని విధంగా మీకు ఒక వ్యాధి వచ్చింది.

**డా. మైకేల్ ఈస్లీ :** దాన్ని గురించి చెప్పడం బాధాకరం. ఇంట్లో అన్ని పనుల్ని నేనే చేసేవాడిని. కాళ్ళు, బ్రేకులు, నీళ్ల హీటరులు కొళాయిపని, కరంటు పని అన్ని పనులు తెలుసు. ఇప్పుడు ఇతరులకు డబ్బు చెల్లించి చేయించుకోవాలి. గతంలో నేనొక సారి చికాగో పట్టణం వెళ్ళినప్పుడు అక్కడ నుండి మా ఇంటికి ఫోను చేశాను. న భార్యకు ఫోన్ చేసి "నువ్వు ఎలాగున్నావని అడిగాను. ఆమె వేలమంది స్త్రీల ముందు నిలుచుని వారికి భోదించగలిగిన సామర్థ్యశాలి". ఇప్పుడే తోటలోని గడ్డిని కత్తిరించానని చెప్పండి. నేను విస్తుపోయాను. నీవేలాంటి భర్తవని ప్రశ్నించుకున్నాను. ఆమె ఇది చెయ్యాల్సిన పనిలేదు. దాన్ని గురించి మాట్లాడటమే కష్టం. ఆమె ఎన్నడు సణగలేదు. కొన్నిసార్లు ఈ పనులు ఆమెకు కష్టంగా ఉంటాయని తెలుసు. ఇంతపని ఒక్కత్తెనే

ఎలా చెయ్యడమని తెలుస్తుందని తెలుసు. ఐతే ఏనాడూ నాపై సణుక్కోలేదు. ఏనాడూ నాపైన కోపాన్ని ప్రదర్శించలేదు. ఏనాడూ నాపైన కోపముగా మాట్లాడలేదు. సర్జరీ తర్వాత, ఇంటికి వస్తే, ఆ నిస్సహాయ స్థితిలో పలువురు మనకు సహాయ పడాల్సి వస్తుంది. ఆత్మ గౌరవం పూర్తిగా నశించిపోతుంది విపరీతంగా నొప్పి. కృతజ్ఞతతో ఉంటాం. జానీ చాలామంచి సలహా యిచ్చింది. మీకు పరిచర్య చేస్తున్న వారిని ప్రేమించాలి.

**జొని ఎర్కసస్ తడ:**కచ్చితంగా.

**డా. మైకేల్ ఈస్లి :** ఆసుపత్రిలో కూడా సిబ్బంది కొన్ని సార్లు కఠినంగా ఉంటారు.

**జొని ఎర్కసస్ తడ:**చూడండి. నా భర్త పైన నాకు ప్రేమ. ఈ మాట విచిత్రంగా ఉండవచ్చుకాని, నాకు టాయిలెట్ పనుల్లో సహాయ పడుతుంటే మరింత ప్రేమవస్తుంది. అది అతడి అలవాటు కాదు. మరొక స్నేహితురాలు ఈ పనుల్లో సహాయ పడుతుంటుంది. ఐతే చాలా సార్లు అతడు కూడా దీన్లో సహాయపడుతుంటాడు. నా వెనుక భాగాన్ని తుడుస్తుండగా, నేను పడుకుని ఇతడు నన్నెంతగా ప్రేమిస్తున్నాడని ఆశ్చర్యపడుతుంటాను. ఎంతో ప్రేమతో ఆ పనులను చేస్తుంటాడు అతని రుణాన్ని తీర్చుకోలేను.

**డా. మైకేల్ ఈస్లి :** అంగీకరించబడటం, ఆ వ్యక్తి కొరకు సమస్తాన్ని సమర్పించుకోవడం. మీరు కెస్ కోసం సిండి నా కోసం, రెండో ఆలోచన లేకుండా సమర్పించుకోవడం.

**జొని ఎర్కసస్ తడ:**నిజమే.

డా. మైకేల్ ఈస్లి : ఐతే బాగా ఆత్మాభిమానమున్న వ్యక్తి ఇప్పుడు ఇతరులపై పూర్తిగా ఆధారపడటం బాధాకరం.

జోని ఎర్కసస్ తడ:అవును అది నిజమే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :ప్రజలారా, నేను వచ్చేవారం జానీ ని మికాయేలును, మిమ్మల్ని బాగు చేయమని విశ్వాసంతో ప్రార్థించారా? మీకు స్వస్థత కావాలా? దేవుడు స్వస్థపరుస్తాడనుకున్నారా? అని ప్రశ్నించ బోతున్నాను. స్వస్థత గురించి మాట్లాడుకో బోతున్నాము. తప్పక ఆ కార్యక్రమాన్ని చూడండి.

వచ్చేవారం ప్రోగ్రాంలోని దృశ్యాల కోసం చూస్తూనే ఉండండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org